క్లుప్తంగా

కష్టపడితే ఉద్యోగం సాధించడం సులువే..



వనపర్తి రూరల్: ప్రభుత్వ కొలువు సాధించాలనే తపన ఉంటే ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సాధించడం కష్ట మేమీ కాదని చిమనగుంటపల్లి **సుమనశ్రీ** గ్రామానికి చెందిన గొర్ల సుమశ్రీ నిరూపిం చారు. టీజీపీఎస్సీ ప్రకటించిన గ్రూప్–1 మెయిన్స్ పరీక్షా ఫలితాల్లో 475.5 మార్కులు సాధించి సుమనశ్రీ సత్తా చాటారు. తండ్రి గొర్ల కృష్ణయ్య కండక్టర్ విధులు నిర్వహిస్తు కొంత కాలం క్రితం మృతి చెందాడు. తల్లి గొర్ల సంతో షమ్మ వనపర్తి జరనల్ ఆస్పత్రిలో హెల్త్ సూప ర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. సుమనశ్రీ ప్రస్తుతం గ్రూప్–4లో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం సాధించి పెద్దమండడి కళాశాలలో పనిచేస్తు న్నారు. తన విజయం వెనుక కుటుంబ సభ్యులు మేనమామ, బాబాయి, అక్క, చెల్లెలు, అన్న సహకారం ఎంతో ఉందని ఆమె అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివించారని, అనుకున్న లక్ష్యాన్ని చేరు కోవడం ఆనందంగా ఉందన్నారు.

భక్తిశ్రద్ధలతో పౌర్ణమి పూజలు



ఆత్మకూర్: పాండురంగస్వామి పౌర్ణమి సేవా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం మండలంలోని మూలమళ్ల శ్రీపాం డురంగ స్వామి ఆలయంలో ప్రధాన అర్చ కుడు శ్రీధర్‌జ్యోషి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి పాండురంగస్వామి భజ నమండలి ఆధ్వర్యంలో భజన చేశారు. కార్య క్రమంలో నిర్వాహకులు శేఖర్, భీమన్న, వేణుగోపాల్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, యుగం ధర్‌రెడ్డి, సహదేవ్, ఆనంద్‌గౌడ్, సత్తిరెడ్డి, భగ వంతురెడ్డి, వెంకట్‌రెడ్డి, రుద్రయ్య, సునం ద్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

దుప్పల్లిలో కాముడి దహనం



మదనాపురం: మండలంలోని దుప్పల్లిలో గురువారం అర్ధరాత్రి కాముడి దహనం చేశారు. హోలీ పండుగను పురస్కరించుకొని ముందు రోజు కాముడి దహనం చేయడం ఆన వాయితీ. గ్రామంలో యువకులు కాముడి ఊరేగింపు నిర్వహించి బస్టాండ్ వద్ద దహనం చేసినట్లు తెలిపారు.

వనపర్తిలో దాశరథి శత జయంతి వేడుకలు

వనపర్తి: సాహితీ కళావేదిక, తెలంగాణ వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 29న తెలంగాణ కవి, ఉద్యమకారుడు దాశరథి కృష్ణ మాచార్య శతజయంతి ఉత్సవాలు స్థానిక దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్‌లో జరిపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శుక్రవారం వనపర్తిలో సమా వేశమై సన్నాహక సమావేశం గురించి చర్చిం చారు. ప్రధాన వక్తగా కవి, గాయకుడు శాస నమండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్, సహ వక్తగా సుప్రసిద్ధ సాహితీవేత్త డా. కోయి కోటే శ్వర్‌రావు ఇతర సాహితీవేత్తలు హాజరవు తారని తెలిపారు. కవిగా, తొలితరం తెలం గాణ ఉద్యమకారుడిగా దాశరథి కృష్ణమాచార్య సాహిత్యం, జీవన ప్రస్థానం గురించి నేటితరా నికి వివరించడమే ముఖ్య ఉద్దేశమని తెలి పారు. కార్యక్రమంలో మాజీమంత్రి నిరంజన్ రెడ్డి, పలుస శంకర్‌గౌడ్, కందూరు నారాయ ణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగదీశ్వర్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

కొత్తకోట: మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని అసెం బ్లీ స్పీకర్ అక్రమంగా సస్పెన్షన్ వేటు వేశారని, స్పీకర్ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకో వాలని జె డ్పీ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్ డిమాండ్ చేశారు. మాజీ మంత్రి సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ శుక్రవారం స్థానిక చౌర స్తాలో నిరసన వ్యక్తం చేసి అంబేడ్కర్ విగ్రహా నికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మాయమాటలు, అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిం దని ఎద్దేవా చేశారు. ఇందేటని అసెంబ్లీలో ప్రశ్నించిన జగదీశ్వర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీడీసీ మాజీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, గాడీల ప్రశాంత్, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, నెహ్రూ, కిరణ్, షకీల్, హోటల్ రాజు, గోవర్ధన్, ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.





అమరచింతలో..



పామిరెడ్డిపల్లిలో యువకుల సంబరాలు



అప్పారెడ్డిపల్లిలో..



కొత్తకోట ఛత్రపతి వాకింగ్ క్లబ్ సభ్యులు

హోలీ.. రంగేలి

హోలీ పండుగను పురస్కరించుకొని శుక్రవారం జిల్లావ్యాప్తంగా చిన్నా, పెద్దా తేడా లేకుండా అం దరూ ఒకరిపైఒకరు రంగులు చల్లుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్ని ప్రాంతాల్లో యువకులు రంగులతో నింపిన ఉట్లు కొట్టారు. యువకులు డీజే పాటలతో నృత్యాలు చేస్తూ ఊరేగింపు చేశారు. ప్రకృతి ప్రేమికులు, సామాజిక కార్యకర్తలు మొదటి నుంచి కెమికల్స్‌తో కూడిన రం గులకు దూరంగా ఉండాలని పిలుపునివ్వడంతో గ్రామాల్లో మోదు గ పూలతో తయారు చేసిన రం గులను చల్లుకున్నారు. మహిళలు, పెద్దలు కోలా టాలు, బొడ్డెమ్మ కొడుతూ ఆడిపాడారు. అంత కముందు గురువారం అర్ధరాత్రి కాముడి దహనం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి, నెట్‌వర్క్



ఖిల్లాఘనపురం బెస్తగేరిలో హోలీ సంబరాల్లో కాలనీవాసులు



పెబ్బేరులో..



తెల్లరాళ్లపల్లితండాలో..



అమరచింతలో చిన్నారులు



ఆత్మకూర్‌లో..



పాన్‌గల్‌లో..



కొత్తకోట గణేష్‌నగర్ కాలనీలో..



ఖిల్లాఘనపురంలో..



కడుకుంట్లలో..



మదనాపురంలో..

3 ఇసుక ట్రాక్టర్లు, ప్రొక్లెయిన్ సీజ్

గోపాల్‌పేట: అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లు, ఒక జేసీబీని శుక్రవారం పట్టుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని గోపాల్‌పేట ఎస్‌ఐ నరేష్‌కుమార్ తెలిపారు. అయన తెలిపిన వివరాల మేరకు.. చెన్నూరు రోడ్డులో ఉన్న చిన్నవాగు నుంచి ఫిల్టర్ ఇసుకను మూడు ట్రాక్టర్లు, ఒక జేసీబీ సహాయంతో తరలి స్తుండగా శుక్రవారం ఉదయం ఏడు గంటల ప్రాం తంలో పోలీసులు అడ్డుకున్నారు. ఇసుక తరలించేం దుకు అనుమతి పత్రాలు చూపించాలని పోలీసులు కోరగా వారు ఎటువంటి ఆధారాలు చూపించలేదు. దీంతో మూడు ఇసుక ట్రాక్టర్లు, జేసీబీని పోలీస్‌స్టేష న్‌కు తరలించి ఓనర్ పుల్లయ్య, డ్రైవర్లు శివ, జనార్ద న్, గణేష్‌పై కేసులు నమోదు చేశామని ఎస్‌ఐ వివ రించారు.



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు, ప్రొక్లెయిన్

రాజకీయ అండదండలతోనే వ్యాపారం

గోపాల్‌పేటకు చెందిన కొందరు ఇసుకాసురులు రాజకీయ నాయకుల అండదండలతోనే ఇరవై ఏళ్లుగా ఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారని ఎన్ని సార్లు కేసులు అయినా అవే ట్రాక్టర్లను వినియోగిస్తు న్నారనే విమర్శలు మండలంలో జోరుగా వినిపిస్తు న్నాయి. పోలీసులు తూతూమంత్రంగా కేసులు నమోదు చేయడం.. మళ్లీ ట్రాక్టర్లు బయటికి వచ్చిన వెంటనే అవే ట్రాక్టర్లతో ఇసుక వ్యాపారం కొనసా గించడం పరిపాటిగా మారిందంటున్నారు. పోలీసు లకు ఎవరైనా ఫిర్యాదు చేస్తే వ్యక్తిగత దూషణలు, బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఉన్నతాధికారులు పటిష్ట చర్యలు తీసుకుని ఇసుకాసురులను కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రెయినేజీ నిర్మాణం చేపట్టరా..

పాన్‌గల్: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో డ్రెయినేజీ నిర్మాణం చేపట్టి మురుగు సాఫీగా వెళ్లేందుకు తగు చర్యలు తీసుకో వాలని పాఠశాల విద్యార్థులు, కాలనీవాసులు కోరు తున్నారు. కాల్వకు సరైన డ్రెయినేజీ లేకపోవడంతో మురుగు నిలిచి దుర్వాసన వెదజల్లడంతో పాటు పందుల సంచారంతో ఇబ్బందులు ఏర్పడు తున్నాయని వారు వాపోయారు. గతంలో ఉన్న డ్రెయినేజీ శిథిలావస్థకు చేరుకుందని, కాల్వను తొలగించి నూతన డ్రెయినేజీ నిర్మాణం చేప డతామని చెప్పిన పంచాయతీ అధికారులు ఆ దిశగా దృష్టి సారించడంలేదు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి నూతన డ్రెయినేజీ నిర్మాణం చేపట్టి ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



పాన్‌గల్ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో డ్రెయినేజీ దుస్థితి

‘దివ్యఖురాన్ పఠించాలి’

ఆత్మకూర్: పవిత్ర రంజాన్ మాసం ఎంతో ప్రాముఖ్యతతో కూడుకున్నదని, ఇదే మాసంలో దివ్యఖురాన్ అవతరించిందని మౌలాన అబ్దుల్‌అ లీం, మౌలాన ఇర్ఫాన్, మౌలాన తమీమ్ అన్సారీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని మస్జిదే నూర్, మస్జిదే అజంజాహి, మస్జిదే సయ్యదియ, మదర్సా మస్జిద్, ఈద్గా మస్జిద్‌లో రంజాన్ మాసం విశిష్ట తను వివరించారు. రంజాన్ మాసంలో సంపదలో 25 శాతం జకాత్ రూపంలో దాన, ధర్మాలు చేయా లని, నిరుపేదలకు అండగా నిలిచి ఆహార పదార్థా లతో పాటు దుస్తులను సమకూర్చాలని సూచిం చారు. కార్యక్రమంలో హాఫీజ్ జియాఉర్ రహ్మాన్ ఫహీమ్, హాఫీజ్ ముక్తదీర్, హాఫీస్ రఫియోద్దీన్, హాఫీజ్ ఫక్రుద్దీన్, ముస్లింలు పాల్గొన్నారు.

ఉపవాస దీక్షాపరులకు పండ్ల పంపిణీ



అమరచింత: రంజాన్ మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్ష ఆచరిస్తున్న వారికి శుక్రవారం ఇఫ్తా ర్‌లో భాగంగా బీజేపీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు మేర్వరాజు ఆధ్వ ర్యంలో ఉపవాస దీక్షాపరులకు తమ వంతుగా పం డ్లు అందించడం జరిగిందన్నారు. ప్రపంచ శాంతికి ప్రార్థించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

సంత సమస్యల చింత



చిన్నంబావి ప్రధాన రోడ్డుపై కొనసాగుతున్న సంత

- రోడ్లపైనే నిర్వహణ
- మౌలిక వసతులు కరువు

చిన్నంబావి: మండల కేంద్రంలో ప్రతి గురువారం సంత నిర్వహించేందుకు వనరులున్నా వసతులు మాత్రం లేవు. దీంతో రోడ్లపైనే సంత నిర్వహిస్తుం డడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడు తున్నారు. సంత ద్వారా ఏడాదికి పంచాయతీకి రూ.లక్ష ఆదాయం వస్తోంది. కానీ సంతను అభివృ ద్ధి చేసేందుకు అధికారులు ఆసక్తి చూపడం లేదు.

రోడ్లపైనే సంత ..

చిన్నంబావి మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తా, వాల్మీకి విగ్రహం చుట్టూ ప్రధాన రహదారిపైనే సంత నిర్వహిస్తుడటంతో ప్రజలు, వ్యాపారులు అవస్థలు పడుతూ అసౌకర్యానికి గురవుతున్నారు. వ్యాపారులు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వస్తు వుల విక్రయాలు జరుపుతుంటారు. వర్షాకాలంలో వీరి బాధలు వర్ణనాతీతం. సంతకు ప్రత్యేక స్థలం కేటాయించి అక్కడే షెడ్లు నిర్మించాలని, షెడ్ల నిర్మాణం చేపడితే అడ్వాన్స్‌ల రూపంలో చెల్లించేం దుకు సిద్ధంగా ఉన్నామని వ్యాపారులు చెబుతు న్నారు. అధికారులు స్పందించి సంతకు ప్రత్యేక స్థలం కేటాయించి షెడ్లు నిర్మించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

మరుగుదొడ్లు లేక..

మండల కేంద్రంలో ప్రధాన రోడ్లపైనే సంత ఏర్పాటు చేస్తున్నారు. కొప్పునూరుకు వెళ్లే ప్రధాన రోడ్డు, కొల్లాపూర్–పెబ్బేరు రోడ్డుపై, పెద్దమారు రోడ్డుపై సంత నిర్వహిస్తున్నారు. సంత ప్రదేశంలో మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి కనీసం మరుగుదొడ్లు అయినా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరు తున్నారు.

స్థలం కేటాయించాలి



మండల కేంద్రంలో నిర్వ హించే సంతకు ప్రత్యేక స్థలం కేటాయించాలి. రోడ్లపై సంత నిర్వహిం చడం వల్ల వాహనదా రులు, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

– స్వాములు, చిన్నంబావి

రోడ్లపై దుకాణాలతో..



సంతలో రోడ్డు పక్కన షాపులు ఏర్పాటు చేయడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు. ఇం కో ప్రదేశంలో సంత జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– పరశురాం, చిన్నంబావి

రేపు గోపాల్‌పేటలో మెగా వైద్య శిబిరం

వనపర్తిటౌన్/గోపాల్‌పేట: ప్రజలకు వైద్య సేవలు చేరువ చేసి, వారి ఆరోగ్య పరిరక్షణకు దోహదపడేం దుకు దివగంత ప్రజా వైద్యుడు జిల్లెల మాధవరెడ్డి స్ఫూర్తితో ఈ నెల 16న గోపాల్‌పేట మండలంలో మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ మెడికల్ విభాగం రాష్ట్ర చైర్మన్ జిల్లెల ఆదిత్యారెడ్డి తెలిపారు. మెడికల్ విభాగంలో 14 విభాగాలకు చెందిన ముక్కు, గర్భాశయం, రొమ్ము క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, కంటి పరీక్షలు, జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జరీ, పీడియాట్రిక్, కీళ్ల నొప్పులు, ఓబీజీ, గైనకాలజీ సమస్యలకు చికిత్స చేయనున్నట్లు వెల్లడించారు. ఇందుకోసం ఆల్ ఇం డియా ప్రొఫెషనల్ మెడికల్ విభాగం నుంచి 50 మంది వైద్యులు వస్తారని, ఉచిత వైద్య శిబిరాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రారంభిస్తారని వెల్లడించారు. గోపాల్‌పేట హైస్కూల్‌లో జరిగే మెగా వైద్య శిబిరానికి మండల సమీప ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

వనపర్తి రూరల్: ఈ నెల 23న జరిగే భగత్‌సింగ్ వర్ధంతి నేపథ్యంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఏఐవైఎఫ్ కార్యాలయంలో నాయకులతో కలిసి భగ త్‌సింగ్ వర్ధంతి గోడపత్రిక విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్, మత్తు పదార్థాలు, తాగుడుకు బానిసలు కావొద్దని, రాజకీయ నేతల స్వార్థ రాజకీయాల వలలో పడొద్దని సూచిం చారు. భగత్‌సింగ్ ఆశయ స్ఫూర్తితో సమాజ మార్పు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఏఐ వైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా పోటీలు, సెమినార్లు, చెకుముఖి టాలెంట్ టెస్టులు నిర్వహి స్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నాయ కులు రమేష్, విజయరాములు, గోపాలకృష్ణ, విష్ణు, చందు, నరేష్, వంశీ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

వార్డుల్లో సమస్యలు పరిష్కరించండి

అమరచింత: మున్సిపాలిటీలోని 4వ వార్డులో నెల కొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీ ఎం మండల నాయకులు అజయ్, బుచ్చన్న, శ్యాం సుందర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని 4వ వార్డులో శుక్రవారం వారు పర్యటించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ అంబేడ్కర్ భవనం ఎదుట పూర్తి స్థాయిలో కాంపౌండ్‌ను నిర్మించి అధికారికంగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. వార్డులో సామూహిక మరుగుదొడ్లు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సామూ హిక మరుగుదొడ్డి నిర్మించాలన్నారు. బస్తీ దవాఖానా ఏర్పాటు చేస్తున్నామని చెప్పి కేవలం ఆశావర్కర్లకే పరిమితం చేయడం ఏమిటని ప్రశ్నిం చారు. సీసీ రహదారులతో పాటు డ్రెయినేజీలను యుద్ధప్రాతిపదికన నిర్మించాల్సిన అవసరం ఉంద న్నారు. మున్సిపల్ అధికారులు వార్డుల పర్యటన చేయకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే అన్న ట్లుగా ఉన్నాయని, అధికారులు నిర్లక్ష్యం వీడి సమ స్యలు గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వినోద్, నిశాంత్, కుమార్, వెంకటమ్మ పాల్గొన్నారు.



చెత్తతో అపరిశుభ్రంగా ఉన్న ప్రదేశాన్ని చూపుతున్న సీపీఎం నాయకులు

కష్టజీవుల గొంతుక కారల్‌మార్క్స్

వనపర్తిటౌన్: కమ్యూనిస్టు సిద్ధాంతకర్త, తాడిత, పీడిత వర్గాల గొంతుకగా కారల్‌మార్క్స్ చరిత్రలో నిలిచారని ప్రజావాగ్గేయకారుడు, మహనీయుల స్ఫూర్తి వేదిక కన్వీనర్ రాజారాంప్రకాశ్ అన్నారు. కారల్‌మార్క్స్ 142 వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మహనీయుల స్ఫూర్తి వేదిక ఆధ్వర్యం లో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో గిరిరాజాచారి, బాలేమియా, గంధం గట్టయ్య, వెంకటస్వామి, శివశంకర్, కుషకుమార్, శ్రీనివాసులు, మహేందర్, రాములు పాల్గొన్నారు.

వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాల యంలో పట్టణ కార్యదర్శి ఎం పరమేశ్వరచారి అధ్యక్షతన కారల్‌మార్క్స్ వర్ధంతిని ఘనంగా నిర్వ హించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జబ్బార్, పుట్ట ఆంజనేయులు, పలువురు నాయకులతో కలసి కారల్‌మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బాల్‌రెడ్డి, లక్ష్మి, కురుమయ్య, బాలస్వామి, గంధం గట్టయ్య, నందిమల్ల రాములు, బీసన్న, రత్నయ్య, కృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



జిల్లాకేంద్రంలో కారల్ మార్క్స్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

‘అండగా ఉంటాం’

మదనాపురం: మండలంలోని రామన్‌పాడులో బీఆ ర్‌ఎస్ సీనియర్ నాయకుడు రాములు అనారోగ్యం తో శుక్రవారం మరణించారు. విషయం తెలుసు కున్న మార్కెట్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అండగా ఉంటామని భరోసానిచ్చారు. కా ర్యక్రమంలో శేఖర్‌రెడ్డి, వడ్డె కృష్ణ, మహదేవన్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, ఖదీర్, సాయిబాబా, అంజాద్ ఉన్నారు.